ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

- జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్
- వైద్య శాఖ అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 14: ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య విస్తీర్ణాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో క్షేత్ర స్థాయి అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. అందులో అందుతున్న వైద్య సేవలు, 14 రకాల రిజిస్టర్లను పరిశీలించాలన్నారు. ప్రతి సెంటర్‌లో కనీసం 105 రకాల మందులు ఉండాలని, డ్రగ్ స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. వాలిడేషన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి నెల 5వ తేదీలోగా హెచ్ఎంఎస్ రిపోర్టులు ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. అడల్ట్ బీసీజీ టీకా వేసేందుకు అర్హులను నమోదు చేయాలన్నారు. గర్భిణులు వివరాలు నమోదు చేసి, అందరికీ రెండు డోసుల టీడీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. గర్భిణులు ప్రసవం కోసం ప్రభుత్వ దవాఖానకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. సమయ పాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. శ్రీనివాస్ రెడ్డి, డా. జైపాల్‌రెడ్డి, డీపీవో రవీందర్, ఏఎంవో సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, కటుకం భూమేశ్వర్, హెచ్ఈవో రాజేశం, సీహెచ్‌వోలు, హెచ్ఈవోలు, హెల్త్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఆర్టీఏ సభ్యులు

జగిత్యాల, ఫిబ్రవరి 14: రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం ఆర్టీఏ సభ్యుడు కమటాల శ్రీనివాస్ కలిసి జిల్లా రవాణా శాఖ కార్యాలయంతో పాటు కోరుట్ల డివిజన్ ఆర్టీఏ కార్యాలయంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రైవేట్ స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారని, అరకొర వసతులతో విధుల నిర్వహణ ఇబ్బందిగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలో ఏవో, పూర్తిస్థాయి ప్రాంతీయ రవాణా అధికారిని నియమించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: JAGTIAL.
O.S.No. 341 of 2024
Between:
Dastagir@Mohammad Salim Mehboob ...plaintiff
AND
Mohammad Raja Mohammad and others ...Defendants
To,
Defendant. No.2. Mohammad Raja Mohammad S/o.Hussain, Age: 55 years, occu: Business, R/o, H.No. 4-3-16/4/b, TulasiNagar locality of Jagtial, Town & Mandal
WHERE AS, the above named plaintiff has filed the above suit against the defendants. No.1 to 3 for seeking the relief of Declaration of title, Recovery of possession and Mandatory Injunction over the suit land described in the plaint schedule sketch map and in Several times summons were sent to you the defendant.No.1, but you are intentionally avoid to receive the same. Take notice that the above case is posted on.27-2-2025 for your appearance and written statement before the Hon,ble court, at 10-30 a.m either in person or through advocate, if you fails to appear before the Hon,ble court, the matter will be decided against you as per law.
(By order of senior civil Judge, Jagtial)
Dat:15-02-2025
Sd/-**A. RAMACHANDRAM & K. SRINIVAS**
Advocates, Jagtial, Cell: 9441375632

రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు విద్యార్థుల ఎంపిక

అధ్యాపకులు, విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14: తెలంగాణ కమిషనరేట్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ పోటీలకు జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్లపల్లి రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు మహేందర్, పవన్ కళ్యాణ్, వందన, మాధవి, పావని 'పసుపు పంటలు కీటకాల జీవవైవిధ్యం' అంశంపై నిర్వహించిన స్టూడెంట్ జిజ్ఞాస ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. కాగా, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల జిజ్ఞాస కో-ఆర్డినేటర్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జిజ్ఞాస కళాశాల కో-ఆర్డినేటర్ సాయి మధుకర్, లైబ్రేరియన్ సురేందర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెగడపల్లి, ఫిబ్రవరి 14: మండలంలో పట్టభద్రుల ఓటర్లు 1602 మంది ఉన్నట్లు తహసీల్దార్ రవీందర్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో 973 మంది పురుషులు, 622 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే, ఉపాధ్యాయ ఓటర్లు 36 మంది ఉండగా, ఇందులో 29 మంది పురుషులు, 9 మంది మహిళలు ఉన్నట్లు వివరించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు పట్టభద్రుల, ఒకటి టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న పోలింగ్ ఉంటుందని, అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఎల్లమ్మ ఆలయ నిర్వహణ గ్రామస్తులకే అప్పగించాలి

- మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వినతి

మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ నిర్వహణ బాధ్యతలను తిరిగి గ్రామస్తులకే అప్పగించాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం అందజేశారు. వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ నిర్వహణను వంద సంవత్సరాలుగా గ్రామస్తుల ఆధీనంలోనే కొనసాగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఎండోమెంట్‌లో విలీనం చేసిందని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు ధర్నాలు చేశారని గుర్తు చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎల్లమ్మ ఆలయ నిర్వహణను వెల్లుల్ల వీడీసీకే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సంక్షేమమే సర్కారు ధ్యేయం

- నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలి
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పక్కన విప్ లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

జగిత్యాల/ధర్మపురి/కోరుట్ల, ఫిబ్రవరి 14: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్‌లో పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపుపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాలను విద్యాహబ్‌గా మారుస్తానని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి విజయలక్ష్మి, మోహన్, నందయ్య, రాజన్న, శంకర్, రాజేందర్, రమేశ్‌రావు, దుర్గయ్య, జీవన్, రాజేందర్, మసర్తి రమేశ్, మన్సూర్, రాజేశ్, నేహాల్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, ముఖేష్ ఖన్నా, అంజన్న, అశోక్, ధర రమేశ్, లక్ష్మణ్, సురేందర్, శేఖర్, అనిత, మాధవి, లత, జయశ్రీ, సుభాష్, జితేందర్, రాంచంద్రారెడ్డి, తిరుపతి, గంగాధర్ పాల్గొన్నారు. అలాగే, కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో విప్ లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు గంగాధర్, రాజం, సత్యనారాయణ, వెంకటేశ్‌గౌడ్, నయీమ్, కవిత, సోగ్రాభీ, వేణుగోపాల్, అనిల్, దినేశ్, రాజేందర్, రాజేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ధర్మపురి, ఫిబ్రవరి 14: ధర్మపురి సహకార సంఘం సభ్యుడు తిర్మందాసు సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ప్రమాద బీమా కింద రూ. లక్ష మంజూరైంది. కాగా, సత్యనారాయణ భార్య శోభారాణికి శుక్రవారం డీసీఎమ్మెస్ చైర్మన్ డా. ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ పెరుమాండ్ల ఎల్లాగౌడ్, కేడీసీసీబీ మేనేజర్ లక్ష్మి, సీఈవో రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి బ్రెయిన్‌డెడ్

- నలుగురికి అవయవదానం

రాజేందర్‌రెడ్డి (ఫైల్)

వెల్గటూర్, ఫిబ్రవరి14: బ్రెయిన్‌డెడ్ అయిన యువకుడి అవయవాలను అతడి బంధువులు దానంచేసి నలుగురి ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. వెల్గటూర్ మండలం గొడిసెలపేటకు చెందిన ముస్కు రాజేందర్‌రెడ్డి (35) ఈనెల 6న తలతిరిగి కిందపడి అపస్మారకస్థితికి వెళ్లాడు. కుటుంబసభ్యులు వెంటనే కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్‌గా తెలిపి వెంటనే ఆపరేషన్ చేశారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడి కూడా వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. అయినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. ఈ నెల 13న బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు కుటుంబసభ్యులకు తెలిపారు. వైద్యుల సూచన మేరకు రాజేందర్‌రెడ్డి అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు సంజన, భూదవ్వ, మహేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి ముందుకువచ్చారు. ఈ సందర్భంగా వారికి వైద్యులు కృతజ్ఞలు తెలిపారు.

పసుపు క్వింటాల్ @ రూ.10,666

మెట్‌పల్లి, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.10,666, కనిష్ఠ ధర రూ.5,568, పసుపు గోళ (మండ)కు గరిష్ఠ ధర రూ.9,111, కనిష్ఠ ధర రూ.7 వేలు, పసుపు చూరకు గరిష్ఠ ధర రూ.9,455, కనిష్ఠ ధర రూ.7 వేలు పలికినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 3569 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 14: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌లో ఆదే మోహన్‌కు చెందిన పశువుల కొట్టం గురువారం అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. అలాగే, ఆవు కూడా మృతి చెందగా, శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వెళ్లి పశువుల కొట్టాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. అలాగే, గ్రామానికి చెందిన మారిశెట్టి సూర్యప్రకాశ్ తల్లి సుశీల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ నాయకులు అంకం సతీశ్, చిత్తారి మల్లారెడ్డి, అరిగెల మహేశ్, నాగులపల్లి రవి, రాజాగౌడ్, వినోద్, అశోక్, లింగారెడ్డి, నారాయణ, శంకర్, దనేశ్వర్ రావు, తదితరులున్నారు.

రాయికల్, ఫిబ్రవరి 14: రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. అలాగే, కిష్టంపేట గ్రామానికి చెందిన నల్లాల గంగారాం అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ మోహన్, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, విజయ్, భరత్, భూపతిపూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, తదితరులున్నారు.

సంత్ సేవాలాల్ జయంత్యుత్సవాలు

రాయికల్, ఫిబ్రవరి 14: మండలంలోని రాజానగర్‌తండా, లీల్యా నాయక్ తండాల్లో శుక్రవారం ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి కార్యకర్తలు సురేందర్, గుగ్లావత్ జలపతి, నగావత్ శ్రీను, తిరుమల్, జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మెట్‌పల్లి టౌన్, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి పట్టణంలోని రేగుంటలో ఉన్న వన నర్సరీని మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షకాలంలో మొక్కలు నాటేందుకు బ్యాగ్ ఫిల్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేయడంతో పాటు నర్సరీలో ప్రతి రోజూ మొక్కలకు నీళ్లు పడుతూ గడ్డిని తొలగించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. డీఈ నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ విష్ణు, విజయ్, ముజీబ్, అనిల్, అశోక్ పాల్గొన్నారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరరావుపేట గ్రామ శివారులో ఎస్సారెస్పీ వరద కాలువ పంప్ హౌస్ వద్ద గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం లభ్యమైనట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. సుమారు 50 ఏళ్ల వయసు గల వ్యక్తి లేత వంకాయ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు, కొంత తెలుపు రంగు గడ్డం, నలుపు రంగు ముఖం, ఎత్తు 5.6 అంగుళాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు మెట్‌పల్లి సీఐ సెల్ 87126 56819, ఎస్ఐ సెల్ 87126 56795, కానిస్టేబుల్ సెల్ నంబర్ 83749 24900కు సమాచారం అందించాలన్నారు.

చెరకు సాగుపై రైతుల అభిప్రాయ సేకరణ

మల్లాపూర్, ఫిబ్రవరి 14: మండలంలోని ముత్యంపేట గ్రామంలో మూతపడిన చక్కెర కర్మాగారం ప్రారంభించడానికి అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం చిట్టాపూర్ గ్రామంలో చెరకు పండించడానికి ఆసక్తి గల రైతుల అభిప్రాయాలను చక్కెర శాఖ అసిస్టెంట్ కమిషనర్ రవి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చక్కెర కర్మాగారం పరిధిలోని రైతులు చెరకు పంట సాగు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ అధ్యక్షుడు కంది బుచ్చిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు బారసాల

కోరుట్ల, ఫిబ్రవరి 14: పట్టణంలోని కాల్వగడ్డ వద్ద గల సంతోషిమాత ఆలయానికి చెందిన గోమాత 20 రోజుల క్రితం లేగ దూడకు జన్మనిచ్చింది. ఈసందర్భంగా శుక్రవారం ఆలయ అధ్యక్షుడు కొత్త సురేశ్-స్వరూప దంపతులు లేగ దూడకు భక్తుల సమక్షంలో బారసాల నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, గోపూజ జరిపించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

బాధితుడిని ఆదుకోవాలి

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 14: జాబితాపూర్‌లో ఆదే మోహన్‌కు చెందిన పశువుల కొట్టం అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా, కొట్టంలో ఉన్న ఆవు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ఘటనా స్థలానికి శుక్రవారం జడ్పీ మాజీ వైస్‌పర్సన్ దావ వసంత వెళ్లి కాలిపోయిన పశువుల కొట్టాన్ని పరిశీలించి, బాధిత రైతుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, గంగారెడ్డి, చిత్తారి శ్రీనివాస్, స్వప్న, జలంధర్, స్వామిరెడ్డి, హరీశ్, రాజు, రంజిత్, శేఖర్, సురేశ్, తిరుపతి, మహేశ్, మధు, గంగాధర్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ధర్మపురి, ఫిబ్రవరి 14: బుగ్గారం మండలం శెకల్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ, లింగ సమానత్వం, లింగ వివక్ష, ఆడపిల్లల హక్కులు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం సభ్యురాలు గౌతమి, ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు నివాళి

రాయికల్/మేడిపల్లి/కథలాపూర్, ఫిబ్రవరి 14: రాయికల్ పట్టణంలో శుక్రవారం పట్టణ యువత ఆధ్వర్యంలో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. పట్టణంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడంతో పాటు 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే, మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట, కథలాపూర్ మండల కేంద్రంలో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు యువకులు, నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై సేంద్రియ ఎరువులు

కథలాపూర్, ఫిబ్రవరి 14: మండలంలోని రైతులకు 50 శాతం రాయితీపై (భాస్వరం కరిగించు బ్యాక్టీరియా) సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో యోగితా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 360 కిలోల ఎరువుల బ్యాగులు సరఫరా చేశారని, ఆసక్తి గల రైతులు ఏఈవోలను సంప్రదించాలని పేర్కొన్నారు.

న్యాయవాదుల నిరసన

కోరుట్ల: కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మెట్‌పల్లి/కోరుట్ల, ఫిబ్రవరి 14: రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ శుక్రవారం మెట్‌పల్లి, కోరుట్లలో బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయమూర్తిపై దాడి హేయనీయమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, న్యాయవాదులు సత్యనారాయణ, రమేశ్, సురేశ్, రఘు, సత్యం, శ్రీనివాస్, గంగాధర్, అమరేందర్ రావు, నరేందర్, గణేశ్, ప్రేమ్, వివేక్, నవీన్, విజయ్ సాయి, రాము, ఉమా, దీప పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 14: ఎస్సీ జనాభా కులగణన చేయకుండా, షమీం అత్తర్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయకుండా చేసిన ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు పునరాలోచించాలని మాల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో మాల సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి బాబు, పొట్ట రాజేశ్వర్, గోరుమంతుల మారుతి, రాసమల్ల సురేశ్, కారం రాజయ్య, సాగర్, బాల్క రాజేందర్, భూరం శ్రీధర్, బక్కూరి మధు, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపు లైన్‌కు మరమ్మతులు

మ్యానువల్ వద్ద పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి, ఫిబ్రవరి 14: మెట్‌పల్లి పట్టణంలోని పాతబస్టాండ్ (శాస్త్రీ చౌక్) వద్ద 63వ జాతీయ రహదారిపై మిషన్ భగీరథ పైపులైన్‌కు సంబంధించి మ్యానువల్ నుంచి లీకేజీతో తాగునీరు కలుషితంపై ఈనెల 9న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన మున్సిపల్ కమిషనర్ మోహన్ పైపులైన్ మరమ్మతులకు ఆదేశించారు. శుక్రవారం సంబంధిత సిబ్బంది యుద్ధప్రాతిపదికగా మరమ్మతులు చేపట్టారు.

మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రమే మూలాధారం

కోరుట్ల, ఫిబ్రవరి 14: మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రం మూలాధారంగా నిలుస్తుందని దైవజ్ఞ శిరోమణి ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి, శృంగేరి శారదాపీఠం ఉభయ రాష్ట్రాల సంచాలకుడు బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్య అన్నారు. పట్టణంలోని వేంకటేశ్వరాలయం ప్రాంగణంలో పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితుడు శ్యామ్ సుందర శర్మ సిద్ధాంతిచే గణించబడిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీభట్ల దత్తాత్రేయ శర్మ, బ్రాహ్మణ సేవా పరిషత్ గౌరవాధ్యక్షుడు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్, ఆర్థిక కార్యదర్శి స్వరాజ్, రామకృష్ణ శాస్త్రీ, ఫణి శశాంక శర్మ, రాజేశ్వర శర్మ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో క్రీడాకారిణి ప్రతిభ

మేడిపల్లి, ఫిబ్రవరి 14 : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో మేడిపల్లి మండలం కాచారం గ్రామానికి చెందిన బత్తుల సాయిప్రియ ప్రతిభ చూపి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. కాగా, మహేందర్‌రెడ్డితో పాటు తన గురువు సంపత్‌రావుకు సాయిప్రియ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని కల్లెడ, లక్ష్మీపూర్ గ్రామాల్లో 11కేవీ ఫీడర్లలో లైన్లకింద చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతులు చేపడుతున్నందున శనివారం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, అంతర్గాం, తాటిపల్లి గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంట